సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
గురువారం, జూలై 25, 2024
డిజిటల్

# ఢిల్లీలో దీక్షకు కూర్చుంటా..

నా తెలంగాణ, హైదరాబాద్ : ఢిల్లీలో దీక్షకు కూర్చునేందుకు నేను సిద్ధం... కేసీఆర్‌నూ రమ్మనండి... అప్పుడు నిధులు తెచ్చుడో... మేమిద్దరం చచ్చుడో చూద్దామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడుదామని పిలుపునిచ్చారు. అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామని సూచించారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు కూడా నిధులు తెస్తారో... రాజీనామా చేస్తారో తేల్చుకోవాలన్నారు.కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చామని తాము ఎప్పుడూ చెప్పలేదన్నారు. రూ.100 పెట్టి కిరోసిన్ కొని.. 10 పైసలు పెట్టి అగ్గిపెట్టే కొనలేకపోయిన వారు ఉన్నారని విమర్శించారు. తాము ఎవరి శవాలపైనా రాజకీయాలు చేయలేదన్నారు. దీక్ష గురించి కేటీఆర్ ప్రతి పాదించారని, దీక్షకు నేను సిద్ధం... కేసీఆర్‌ను రమ్మనండి అన్నారు. సభా పక్ష నాయకుడిగా నేను, ప్రతిపక్ష నేతగా కేసీఆర్... ఇద్దరం జంతర్ మంతర్ వద్ద దీక్షకు కూర్చుంటామన్నారు. అప్పుడు నిధులు తెచ్చుడో... మేమిద్దరం చచ్చుడో తేలిపోతుం దన్నారు. తాను దీక్షలో కూర్చోవడానికి సిద్ధమన్నారు.

## కేసీఆర్ ఎందుకు.. మేం రేవంత్ రెడ్డికి రక్షణగా ఉంటాం: హరీశ్‌రావు

బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తాము అఖిలపక్షానికి, ధర్నాకు, దేనికైనా సిద్ధమని హరీశ్ రావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం కోసం తాము సిద్ధమన్నారు. కానీ రుణమాఫీ గురించి తనను, నిరుద్యోగుల గురించి కేటీఆర్‌ను, ఇప్పుడు కేసీఆర్‌ను దీక్ష చేయమని రేవంత్ రెడ్డి సూచిస్తున్నారని, అన్నీ మేమే చేస్తే ఇక మీరేం చేస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. తమది ఉద్యమస్ఫూర్తి అని, కానీ రాజీనామా చేయకుండా పారిపోయింది మీరే అని విమర్శించారు. తెలంగాణవాదుల పైకి తుపాకీ గురిపెట్టి రైఫిల్ రెడ్డిగా పేరు పొందారని ఎద్దేవా చేశారు. పదవులను తృణపాయంగా వదిలేశామన్నారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ త్యాగాలు చేసిందన్నారు. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చాడన్నారు. నాడు సోనియాను దెయ్యం, రాహుల్ గాంధీని పప్పు అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు వారిని పొగు డుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఏకగ్రీవ తీర్మానానికి తాము ఆమోదం తెలుపుతామన్నారు. అయితే దీక్షకు కేసీఆర్ ఎందుకు? నువ్వు దీక్ష చెయ్... మేం నీ చుట్టూ ఉంటామని హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి దీక్ష చేస్తామంటే తాము రక్షణగా ఉంటామన్నారు. రేవంత్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేస్తే ఎమ్మెల్యేలం అందరం ఆయన వెంట ఉంటామని కేటీఆర్ అన్నారు.

కేసీఆర్‌నూ రమ్మనండి,
ఇద్దరం చచ్చుడో
నిధులు తెచ్చుడో
చూద్దాం
ముఖ్యమంత్రి
రేవంత్‌రెడ్డి



- రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో దీక్ష చేయాలని కేటీఆర్ సూచన
- తాము ఎవరి శవాలపై రాజకీయాలు చేయలేదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్ ఎందుకు.. రేవంత్‌రెడ్డి దీక్ష చేస్తే మేం రక్షణగా ఉంటామన్న హరీశ్‌రావు

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

### బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని బీడీ కార్మికుల పిల్లలకు 2024–2025వ సంవత్సరానికి బీడీస్కాలర్షిప్(ఉపకార వేతనాలు)కొరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్లో ని సి ప్రభాకర్ భవన్లోజరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఆగస్టు 31 లోపు ఇంటర్ డిగ్రీ ఐఐటి లేదా ఏదైనా ప్రొఫెషనల్కోర్సు చదివేవారు అక్టోబర్31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు https://scholarship.gov.in/ లేదా01206619540హెల్ప్ లైన్ నెంబర్ హెల్ప్ డెస్క్@ndp.gov in కు ఇమైల్ ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు. సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఎన్నం రాధ, మౌలానా, ఎఐఎస్ఎ ఫ్ జిల్లా అధ్యక్షులు సమీర్, చాందపాషా తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ తక్షణ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తెలంగాణ ప్రభ(ధర్మపురి) :** ధర్మపురి పట్టణం లోని మహాత్మా జ్యోతి పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల పురుషుల గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో తక్షణ ప్రవేశాలకు దరఖాస్తు లు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏలగొండ రాధకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.బిఏ,(ఈపిహెచ్),బికామ్,(సిఏ)బిఎస్సీ ఎంపీసీఎస్, బిఎస్సి బిజెడ్సీ ఇంగ్లీష్ మిడియం కోర్సులకు తక్షణ దరఖాస్తు లు చేసుకోవాలని అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల తో ఈ నెల 31 తేదీ వరకు కళాశాల లో చేరవచ్చునని నాణ్యమైన విద్య తో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,దుస్తులు, భోజనం అందజేస్తామని ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. మరింత సమాచారం కోసం 8121149717,8179407798 ,767490560 లో సంప్రదించలని ప్రిన్సిపాల్ సూచించారు.



## శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆధ్వర్యంలో

# పోచమ్మ బోనాల సందడి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అంటేనే చక్కటి క్రమశిక్షణ, దేశభక్తి మన సాంస్కృతి సాంప్రదాయాలు పండగలు కలలు విశిష్టతతో పాటు ఒక ఉన్నతమైన బాధ్యత గల పౌరులను తయారు చేసే ఒక దేవాలయం. ఒక గ్రంథాలయం ఒక వేద పాఠశాల, దేహదారుడ్యాన్ని పెంచే ఒక వ్యాయామశాల వలే అధ్యాపకులు నిత్యం శక్తి వంచన లేకుండా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటారు. పండగ ఏదైనా దాన్ని విశిష్టతను ముందుగానే తెలియజేసి విద్యార్థులకు దేశం, ధర్మం సంస్కృతి సాంప్రదాయాల విశిష్టతను కళ్ళకు కొట్టొచ్చినట్లు పిల్లలచే వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రత్యేకతను తెలియజేస్తుంటారు. ఆషాడ మాసం కార్యక్రమంలో మనం నిర్వహించుకుని ఆషాడ మాసంలో అమ్మవారికి నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమం ఏర్పాటు చేసి ముందుగా సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు ఎత్తుకొని శిశు మందిర్ నుంచి బయలుదేరారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో ఊరేగింపుగా కోరుట్ల పట్టణ పురవీధుల గుండా ప్రముఖ కూడళ్ళలో నృత్యాలను అద్భుతంగా ప్రదర్శనలు చేశారని పేర్కొన్నారు. అమ్మవారికి సంబంధించిన వేషధారణలో కోలాటం, యోగుచాప్ సంబంధించిన ప్రదర్శనలు ప్రదర్శించడం జరిగింది. అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం కోరుట్ల పట్టణంలో మొట్టమొదటిగా మా సరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థులచే ప్రథమంగా తెలంగాణ సాంప్రదాయ బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా అంతకు రెట్టింపు ఉత్సాహంతో హైస్కూల్ విద్యార్థులతో నిర్వహించుకోవడం చాలా ఆనంద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపూ వెంకటేష్, ప్రబంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు అందే శివ ప్రసాద్, కొండబత్తిని అమర్నాథ్, సమితి కార్యదర్శి చెట్పల్లీ శంకర్ అధ్యాపక బృందం, ప్రబంధకారిణి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

### లింగాపూర్‌లో వన మహోత్సవం కార్యక్రమం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలో చెరువు కట్టపై వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... లింగాపూర్ గ్రామంలో చెరువు కట్ట పైన ఈత ఖజురా చెట్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. టిఎప్టి గీతా కార్మికులు చెరుకట్టల పైన ఈత తాటి ఖర్జూర చెట్లను సుమారు 500 మొక్కలను నాట్టడం జరిగిందని తెలిపారు. గీత కార్మికులు చెరువు కట్టల మీద ప్రభుత్వ స్థలాలలో ఈత మొక్కలు నాటుకొని చెట్లను పెంచుకోవడం వలన రాబోయే రోజులలో గీత కార్మికుల వృత్తి మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందన్నారు. సహకార సంఘాలు టిఎప్టి కార్మికులు వన పెంపకం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమలను నిర్వహిస్తున్నామని అందులోనే భాగంగా నేడు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ చెట్ల ద్వారా రాబోయే రోజులలో ప్రజలకు స్వచ్ఛమైన కల్లుని ఇవ్వటానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం వన పెంపకానికి గ్రామాలలో ఐదు ఎకరాల భూమిని సహకార సంఘాలకు 10 ఎకరాలు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ టి ఎఫ్ టి కార్మికులు రాజా గౌడ్ గంగాధర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బి. వెంక గౌడ్ శ్రీధర్ గౌడ్ బి. పండరి గౌడ్ బి. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారు

- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు
- కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ కు జరిగిన అన్యాయంపై నిలదీత



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం కోరుట్ల పట్టణం లోని స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. మూడవ విడత అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై స్పందిస్తూ తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారని బీజేపీ కేంద్రం ప్రభుత్వం ఇంతలా అవమానిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విభజన హామీ లో భాగంగా ఐటిఐఆర్ ప్రాజెక్టుతో పాటు మరెన్నో ప్రాజెక్టులు పొందుపరిచిందని అన్నారు. రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు ప్రధాన మంత్రి సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ప్రాజెక్టులు మంజూరుచేయాలని, అభివృద్ధికి నిధులుఇవ్వాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను చిన్నచూపు చూస్తే బిజెపి ముక్త తెలంగాణ అనే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కాస సంజీవ్, తేలు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గిరిజన జాతి మనుడతో పాటు రాజ్యాధికారం సాధనే లక్ష్యం

- సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కోలా సీతారాం నాయక్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికి జిల్లా సేవాలాల్ సేన కమిటీ నాయకులు ప్రపంచ గిరిజన జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర సేవాలాల్ సేన కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర సేవాలాల్ సేన మహా సభలను ఆగస్టు నెల 9వ తేదీన 2024 సం.న. నిర్వహింస్తున్నామని వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అధ్యక్షులు సీతారాం నాయక్,





ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ... బంజారా జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులను రాజ్యాంగంలో కల్పించిన హక్కులు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన జిల్లా కమిటీ పని చేస్తుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ, గిరిజన లంబాడీలకు అన్ని రంగాల్లో సాముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలలోని బంజారా నాయకులు సేవలాల్ సేన మహాసభలను బంజారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి. రాజునాయక్, ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్, తారాసింగ్ నాయక్, పకిరా నాయక్, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ బోరు వాటర్ మాకొద్దు

- ఆ నీటితో చర్మ సంబంధిత సమస్యలు
- అధికారులు స్పందించాలి : తురకగూడెం గ్రామస్తులు

**తెలంగాణ ప్రభ (పాలేరు) :** ఆ బోరు నీళ్లు మాకు వద్దు బాబోయ్ అంటున్నారు దళిత కాలని వాసులు. కూసుమంచి మండలం తురకగూడెం ఎస్సీ కాలనీ వాసులు బోరు నీళ్లు వాడడం వల్ల స్కిన్ ఎలర్జీ వస్తుందని అంటున్నారు. ఆ ఎస్సీ కాలనికి దగ్గరలోని స్మశాన వాటికలో వేసిన బోరు నుండి వాటర్ సరఫరా చేస్తున్నారు. ఆ నీళ్ళతో స్నానం చేయడం వలన కాలని వాసులకి వంటిపై బురదలు వచ్చి స్కిన్ ఎలర్జీ వస్తుందని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఆ నీళ్లు మాకు వద్దు అంటున్నారు. గతంలో పాలేరు నుండి వచ్చే వాటర్ సరఫరాను కాలనికి ఆపేసి కొత్తగా బోరు వాటర్ ను సరఫరా చేస్తున్నారు. ఆ నీళ్ళతో స్నానం చేసిన తర్వాత ఎలర్జీ మొదలైనట్టు చెపుతున్నారు. ఇదే విషయాన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శి అనేక మార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మరల అదే బోరు వాటర్ సరఫరా చేస్తున్నారని చెపుతున్నారు. వెంటనే బోరు వాటర్ ను ఆపేసి పాలేరు వాటర్ ను సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.







## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్.రఘు అన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి అత్యవసరం ఉన్నా వెంటనే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే పొలాలకు వెళ్లే వారు తడిసిన విద్యుత్ స్తంభాలను తాకవద్దని, చెట్ల కింద ఉండొద్దని సూచించారు.

## ఇంటింటా జ్వర సర్వే

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో ఇంటింటా జ్వర సర్వే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోరుట్ల పట్టణం మూడవ వార్డులో ఇంటింటా జ్వర సర్వే చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మూడవ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో విస్తరంగా వర్షాలు పడుతున్నందున సిజినల్ వ్యాధులు, జ్వరాలు, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా ఇంట్లో ఉన్న పూల మొక్కలలో గాని టైర్లలో గాని డ్రమ్ములలో గాని మరియు ఇతర చోట్ల నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలి, లేనియెడల అట్టి నిల్వ ఉన్న నీటిలో దోమలు తయారై మనుషులకు కుట్టినచో ఇలాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో శుభ్రపరచుకోవాలని ఆయన తెలిపారు. జ్వరాలు వచ్చిన వ్యక్తులు వెంటనే దగ్గరలో ఉన్న హాజీపూర్ డైమండ్ రెస్టారెంట్ ప్రక్క సంధిలోగల బస్తీ దావఖాన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు తాటిపాముల మమత సామల్ల మమత వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మంటపం ముందర మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హాజరయ్యారు ఈ సందర్భంగా కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ మొక్కలు నాటడమే ముఖ్యం కాదని వాటిని సంరక్షించినప్పుడే ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు పట్టణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కోరుట్ల పట్టణాన్ని హరిత హారంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. వచ్చిన అతిధులకు మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్, అల్లే రాము, మన ప్రెస్ క్లబ్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
www.telanganaprabha.com



అల్లు శిరీష్ కథానాయకుడిగా శామ్ ఆంటోన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'బడ్డీ' సినిమాతో ప్రిషా సింగ్ హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ సందర్భంగా ప్రిషా సింగ్ మాట్లాడుతూ నా ఫొటోలను చూసి ఆడిషన్‌కు పిలిచారు, సెలక్ట్ అయ్యా అని చెప్పుకొచ్చింది. అయితే సెలెక్ట్ అయ్యాక పాత్రలోని వేరియేషన్స్ చూసి నేను చేయగలనా! అని కూడా ఆలోచించా,కానీ హ్యాపీగా చేసేశానని అన్నారు. బడ్డీ చిత్రంలో నేను ఎయిర్ హోస్టెస్ పాత్రలో కనిపిస్తా, అందుకోసం నేను చాలా మంది ఎయిర్ హోస్టెస్‌ను గమనించానని అన్నారు. వారెలా నడుస్తారు.. ఎలా మాట్లాడుతారు, ఇతరులతో ఎలా ప్రవర్తిస్తారు వంటి విషయాలను గమనించాను. ఈ క్రమంలో డైరెక్టర్ ఎయిర్ హోస్టస్ పాత్ర చేయటానికి నాకు కొన్ని రెఫరెన్స్‌లనిచ్చారు అవి కూడా బాగా ఉపయోగపడ్డాయి.

టాలీవుడ్లో నటించటం నటిగా నాకొక మంచి ఎక్స్‌పీరియెన్స్. ఇంకా వైవిధ్యమైన పాత్రలు చేయటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానన్నారు. అంతేకాదు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే ప్రిషకు అభిరుచి ఎక్కువట. తన ఇన్‌స్టాగ్రామ్‌లో రీసెంట్‌గా దీనికి సంబంధించిన ఫొటోలను షేర్ చేసిందామె. అడవుల్లో వైల్డ్ లైఫ్‌కు సంబంధించిన యాత్రికులతో కలిసి సఫారీల్లో వెళ్లి అక్కడి జంతువులను తన కెమెరాలో బంధిస్తుంటుందట. 'వైల్డ్ లైఫ్ అంటే కేవలం జంతువులను, చెట్లకు సంబంధించిన ఫొటోలను కెమెరాలో బంధించటం మాత్రమే కాదు, వాటికీ సంబంధించి సహజమైన భావోద్వేగాలను బంధించటమే అంటోంది ఆమె. అలాంటి విషయాలను నా కెమెరాలో బంధించినప్పుడు సంతృప్తిని, మంచి అనుభవాన్ని ఇస్తుంది. మనం కెమెరాలో బంధించే ప్రతి విషయానికి బలమైన కథ ఉంటుంది. నటన పరంగానూ ఇది నన్ను మెరుగుపరుచుకునేలా చేసింది. కెమెరా ముందు ధైర్యంగా నటించగలుగుతున్నానన్నారు.

# అదే నాకు బాగా ఉపయోగపడింది




